

# ఆ ఇద్దరి కోరిక

పెనుమాక నాగేశ్వరరావు




"ఏవండీ.. ఈ చీరె ఎలావుంది" మురిపెంగా అడిగింది వనజ.

"సింప్లీ సూపర్బ్. నీకోవిషయం చెప్పనా? ఈ పల్చని పైట చాటునుంచీ ఊరిస్తున్న అందాల్ని చూస్తుంటే నీ అందం రోజురోజుకీ పెరుగుతుందేమో వయసుతో పాటు అనిపిస్తున్నది" ముసిముసి నవ్వుల్తో చెప్పాడు దినకర్.

"చాల్లే వూర్కోండి. నాకు నలభై వస్తోంది. ఇంకా అందం, ఆకర్షణా అంటూ బోయి మాటలూ మీరూనూ" అంటూ భర్త భుజం మీద తలానించింది వనజ.

అసలే మంచి రొమేంటిక్ మూడ్‌లో వున్నాడేమో! ఓ చేతిని ఆమె నడుం చుట్టూ పోనిచ్చి బలంగా ఆమెను తనవైపుకు లాక్కున్నాడు.

మెత్తగా వత్తుకుంటున్న ఆమె వక్షస్థల స్పర్శ అతడిలో మత్తు కలిగిస్తుంటే పరవశించిపోతూ ఆమె నడుం మడతలో ఓ ముద్దు పెట్టుకున్నాడు కసిగా.

ఆ ముద్దు గిలిగింతలు పుట్టించగా ఒయ్యారంగా కులికిందామె. ఆ కులుకులోని కదలిక అతడ్ని మరింత ప్రేరేపించింది. ముఖాన్నంతా ముద్దుల్తో తడిపేయసాగాడు దినకర్.

జాకెట్ లోపలికి జొరబడాలన్న అతడి చేతిని సున్నితంగా ఎదుర్కొంటూ "ఇప్పుడు కాదు" అని మాత్రం అనగలిగిందే కానీ అతడ్ని

ఆపలేకపోయింది వనజ. ఆమెకు మరు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఆక్రమించేసుకున్న భర్త బిగి కౌగిలిలో ఇమిడిపోయి మైమరచిపోయింది వనజ.

అప్పటివరకూ కలల ప్రపంచంలో విహరిస్తున్న వనజ, ఆఫీసు నుంచి వచ్చిన భర్త పిలుపుతో ఇహలోకంలో పడింది. ఒక్క ఉదుటన కుర్చీలోంచి లేచింది. ఇదంతా ఊహ! అనిపించేసరికి నిరాశకు లోనైంది. అయినా వాస్తవంగా ఏం జరిగిందంటే..

ఆఫీసు నుంచి వచ్చిన దినకర్‌కు ఎదురెళ్ళిన వనజ "ఏమండీ ఈ చీరె ఎలా వుంది?" అనడిగింది.

"కాలా బాగున్నది కానీ.. కాస్త కాఫీ పోస్తే నేను త్వరగా బయటకు వెళ్ళాలి" విసుగ్గా సమాధానం చెప్పాడతను.

నీరుగారిపోయిన వనజ కాఫీ నీళ్ళు కలిపేందుకు వంట గదిలోకి నడిచింది.

బాత్‌రూంలోకి వెళ్ళి కాళ్ళూ, చేతులూ, ముఖం కడుక్కుని కాస్తంత ఫ్రెష్‌గా ఫీలయ్యి హాల్లోకి వచ్చి మేకప్ చేసుకోసాగాడు దినకర్.

కాఫీ కప్పు అందిస్తూ "నేనంత ఉత్సాహంగా అడిగితే మీరింత ఉదాసీనంగా చెప్తారేంటండీ.. మీకన్నిటికీ విసుగే" నసిగింది వనజ.

"ఇదిగో ఇటు చూడూ.. నువ్వలా ఈ చీరెలా ఉందీ, ఆ బ్రా ఎలా వుందీ అని అడగ్గానే సూపర్బ్ అంటూ నిన్ను ఎత్తుకుని గాల్లో గిరగిరా తిప్పేసి, నువ్వు కిలకిల నవ్వుతుంటే దింపేసి ముద్దు పెట్టేసుకునేందుకు ఇది రెండు గంటల సినిమా కాదు. జీవితం. బోలెడు పనుంది బయట. అర్జెంటుగా వెళ్ళకపోతే ఆరేడు వేలు వస్తున్న పార్ట్ టైం సర్వీస్ గోవింద కొడ్తుంది. ఈ సరసాలూ, పరాచికాల్తో పైసా లాభం లేదు. తిండి పెట్టవ్. డబ్బులేనివాడు డబ్బుక్కొరగాడని, ముందు నీకు చీర కొనటానికి డబ్బుంటే కదా, ఆ చీర నీవు సింగారించుకుని ఎలా వుందని నన్నడగటమూ, నేను మెచ్చుకోవటమూ, సర్సరే.. నేను ఇవ్వాళ ఆలస్యంగా వస్తా పనుంది" అంటూ వడివడిగా వెళ్ళిపోయాడు దినకర్.

ఊహకి, నిజానికి మధ్య ఉన్న అంతరం, వనజ అంతరంగంలో అలజడి రేపసాగింది. ఉద్యోగం మాత్రమే చేసే రోజుల్లో దినకర్ చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా వుండేవాడు. సరస సల్లాపాల్లో చురుగ్గా వుండేవాడు. డబ్బు సంపాదన మీద దృష్టి పడ్డాక షేర్లు కొనడం, అమ్మడం ప్రారంభించాడు. అనుకోకుండా డబ్బు వచ్చిన రోజు మహా సంతోషంగా కనిపించేవాడు. కానీ సరసంగా వుండాల్సిన సమయంలో కూడా ఏవేవో లెక్కలు వేసుకుంటూ, చుక్కలు చూస్తూ పడుకునేవాడు. డబ్బు పోగొట్టుకున్న రోజు మాత్రం ధుమధుమలాడుతూ ఇంటికి చేరేవాడు. అయినదానికీ, కానిదానికీ, తనని తప్పులు పడుతూ విసుక్కుంటూ కసురుకుంటుండేవాడు. డబ్బు పోయినకొద్దీ పంతం పెరిగి అప్పులు చేయడం ప్రారంభించాడు. ఆ డబ్బుల్తో మళ్ళీ షేర్లు కొనడం, వాటి ధరలు ఆయన అనుకున్న ప్రకారం పెరక్కపోగా తగ్గిపోవటంతో మళ్ళీ కృంగిపోవటం, ఆరోగ్యం చెడగొట్టుకోవటం.. భర్త ప్రవర్తనతో ఓసారి వనజ మనసులో కదలాడింది.

ఆ దిగుల్లో, ఆ కలతలో ఎలాగో మద్య పానానికి అలవాటుపడ్డాడు తను. ఈ విషయం మరింత కలవరపరిచింది వనజని. అతగాడు అదుపు తప్పుతున్నాడని, తప్పుమార్గంలో పయనిస్తున్నాడనీ తెలిసినా వారించటానికి విఫలయత్నం చేసిందామె. బ్రతిమాలింది, అనునయించి, హెచ్చరించింది, బెదిరించింది కూడా. అయినా ప్రయోజనం శూన్యం.

ఈ వ్యసనం ప్రారంభం కాకముందు రెండు రోజులు శెలవు దొరికితే చాలు ఏదోక వూరు తీసుకు వెళ్ళేవారు. మూడ్ బాగుంటే గదిలోనే వుండిపోయేవాడు. లేకపోతే సినిమాకో ఊరు చూట్టానికో బయల్దేరి హోటల్లో భోజనం ముగించుకుని రాత్రికి రూమ్ చేరుకునేవారు. పిల్లలు పుట్టాక కూడా నాలుగయిదుసార్లు అలా వేరేచోట్లకి వెళ్ళి హోటల్లో రూమ్ తీసుకుని సరదాగా గడపకపోలేదు. అందుకు ఆఫీసు అడ్డు రాలేదు, పిల్లలూ అడ్డు రాలేదు. అన్నిటికీ మించి ఆర్థిక పరిస్థితులూ అడ్డు రాలేదు. మరి ఇప్పుడో! ఒక్కటే అడ్డం. డబ్బు, డబ్బు, డబ్బు. దాన్ని పోగుచేసుకోవటానికి, పొదివి పట్టుకోవటానికి ఎంత టైమూ చాలటం లేదు. ఎంతకీ తృప్తి కలగటం లేదు. నిద్ర లేచింది మొదలు డబ్బెలా పోగెయ్యాలి అన్న ఆలోచన తప్ప మరో ధ్యాస వుండటం లేదు. ఎలా ఈ ఆలోచన నుండి ఆయన్ని బయటపడేయటం అని అంతర్మథనం ఆరంభం అయ్యింది వనజ మనసులో.

"ఏమండీ మీరు కోపం తెచ్చుకోకుండా వింటానంటే మీతో కాసేపు మాట్లాడాలి. ప్రశాంతంగా కూర్చుని తీరిగ్గా వినాలి" అనునయంగా అడిగింది వనజ.

ఆ అడగటం కూడా సరైన సమయం చూసి అడిగింది. అతనికి ఏవో కంపెనీ షేర్ల ధరలు బాగా పెరిగి అంచనాకు మించిన ఆదాయం వచ్చిన సందర్భంగా ఆనందడోలికల్లో మునిగి తేలుతున్న సమయంలో అడిగింది వనజ. అందుకే విసుక్కోకుండా "సరే" అన్నాడు దినకర్.

అతడి నుంచి అందిన గ్రీన్ సిగ్నల్ కొండంత ధైర్యాన్నిచ్చిందామెకు. "మీరు ఎప్పుడూ డబ్బులు, లెక్కలు, షేర్ మార్కెట్‌లకే పరిమితమైపోతున్నారు. నా గురించీ, ఇంటి గురించీ పట్టించుకోవటం లేదు. ఓ సరదా, సరసం అనేవే లేకుండా పోతున్నాయ్.

## రాశి కోరికలు

భారీ అందాల భామ రాశికి ముచ్చటగా మూడు కోరికలున్నాయట! ఓ సొంతిల్లు సంపాదించుకోవడం, 'మదర్ ఇండియా'లో నర్గీస్ చేసిన పాత్ర చేయడం, అర్థం చేసుకునే భర్తతో స్థిరపడటం, ఇవి రాశి కోరికలు. మొదటి కోరిక ఇటీవలనే తీరినా మిగతా రెండు కోరికలే, ఎప్పుడు (ఎలా?) తీరతాయో అర్థం కావడం లేదట. 'మరి పెళ్ళి చేసుకుంటే ఓ పనై పోతుందిగా?' అంటే "దానికింకా టైముంది" అంటూ ఆ విషయాన్ని వాయిదా వేసేసింది.



ఎప్పుడూ ఏవో ఆలోచిస్తూ పరాగ్గా, చిరాగ్గా ఉంటున్నారు. నాకేం బాగాలేదండీ”

“చూడు వనజా! ఇంకొక్క రెండేళ్ళు.. ఓన్లీ టూ ఇయర్స్ ఓపిక పట్టు. ఆ తర్వాత అంతా నీ ఇష్టం. నువ్వు ఏం కావాలంటే అది, ఎంత, ఎన్ని కావాలంటే అన్ని. ఎప్పుడు కావాలంటే అప్పుడు సమకూరుస్తాను. నువ్వు ఎప్పుడు ఎక్కడికి వెళ్దామంటే అక్కడికి వెళ్ళిపోదాం. వుయ్ విల్ ఎంజాయ్ లైక్ ఎనీథింగ్. డోన్ట్ వర్రీ.. బట్ ప్లీజ్.. వెయిట్ అనదర్ టు ఇయర్స్ దట్సాల్” అంటూ కేలిక్యులేటర్ అందుకుని ఏవో లెక్కల్లో మునిగిపోయాడు.

తన ప్రయత్నం అంతా వృథా అయినందుకు తల్లడిల్లిపోయింది వనజ. భర్తని తన దారిలోకి.. కాదు.. కాదు సరైన దారిలోకి తెచ్చుకోవటం ఎలా అన్నది పెద్ద సమస్యగా తయారయ్యిందామెకు. ఇలాంటి సమస్యల్ని ఎవరెవరో వివిధ పత్రికలవారికి పంపటం, వాటికి అనుభవజ్ఞులు తగిన సలహాలు, సూచనలు ఇవ్వటం తెలుసు వనజకు. చాలా శ్రద్ధగా ఆ పేజీల్ని చదవటం అలవాటు చేసుకున్నదామె. తనకున్నలాంటి సమస్యనే చాలామంది ఆడవారు అడిగినప్పుడు, తెలియచేసిన సమాధానాలు వనజలో కొత్త ఆలోచనలు కలుగజేసినై. ఆఖరి అస్త్రంగా అది కూడా చేసి చూడాలని నిర్ణయించుకున్నదామె. ఒక్కసారిగా వనజ ఆలోచన్లు గతంలోకి వెళ్ళినయ్. పెళ్ళయిన కొత్తల్లో ఒకరోజు స్వీట్స్ పేకెట్‌తో నిల్చున్న తనతో “కార్యం గదిలోకి వచ్చి కజ్జికాయల పళ్ళెం వైపే చూస్తూ నిలబడిందట వెకటికో మనిషి. అలా ఉంది నీ వ్యవహారం” ఉడికింపుగా అన్నాడు దినకర్.

## హైకూలు



**సూది**

కేకగా వినవస్తుంది
జనన సందేశం
నిశ్శబ్దమై ధ్వనిస్తుంది
మరణ సంకేతం

**పరపీడన**

బడుగును
ఎద్దుగా జేసి
చర్నాకోలగా జులుం
చలాయిస్తున్నాడు
బలిసినోడు

**భక్తి**

కర్కసులు ఋషులైరి
రక్కసులు రాజులైరి
కోతులుదూతలైరి
రాళ్ళు రమణులైరి
భక్తిజూపి ఎందరో ముగ్ధులైరి

—వి. సికిందర్

“అంటే అతగాడి ముఖం అంత అసహ్యంగా వుందన్నమాట” అన్న వనజ సమాధానానికి గతుక్కుమనక తప్పలేదు అతనికి.

“ఇక లాభం లేదు. మీ ఆడాళ్ళు రెచ్చిపోతున్నారు దీనికి ఏదోటి చేయాల్సిందే” ఉడికింపు స్థానంలో ఉక్రోషం చోటు చేసుకున్నది.

“ ఏదోటి చేస్తే ఏం లాభం? ఏం చేయాలో అదే చేయాలి. అప్పుడే మేం రెచ్చిపోకుండా వుండేది”

ఆమె మాటలకు మరోసారి అదిరిపోయాడు పాపం దినకర్.

“ఏమిటి శ్రీమతిగారు ఇవ్వాళ మాంచి రైజింగ్‌లో వున్నారు”

“అయ్యోరామా అప్పుడే మర్చిపోయారా! అసలు ఆడవాళ్ళు ఎంత హుషారుగా వుండాలి, ఎలా ఎలా మాట్లాడాలి, ఎలా ఎంకరేజ్ చేస్తూ మాట్లాడాలి అనే విషయాల్ని విపులంగా చెప్పి ఇరవైనాలుగు గంటలు కూడా కాలేదు అప్పుడే మర్చిపోయారా?” ఆశ్చర్యం నటిస్తూ ఎడం చేత్తో బుగ్గలు నొక్కుకుంది వనజ.


“అదా విషయం అలా చెప్పుమరి” మనసులో నే అనుకున్నది దినకర్‌కు క్రితం రోజు కంటె ఉత్సాహంగా శృంగార పర్వాన్ని రక్తి కట్టించిన సంఘటన మదిలో మెదిలి వనజ పెదవులపై దరహాసం నాట్యమాడింది.. అంతలోనే జ్ఞాపకాల నుండి బయటపడింది.

దినకర్ ఆశయం మేరకు లక్షలు సంపాదించాడు. లక్షలాధికారి అయ్యాడు. తన జీవితానికే కాదు పిల్ల భవిష్యత్తు గురించి కూడా చితించాల్సిన అవసరం లేదిప్పుడు. నిశ్చింతగా బ్రతికేయవచ్చు. బ్రతుకుతున్నాడు కూడా. బ్రహ్మాండమైన ఏ.సి. చేయించుకున్న ఇల్లు. ఏ.సి. కారు, అడుగడుగునా నౌకర్లు. అంతా అతను ఊహించుకున్న జీవితమే. తను కోరుకున్న జీవితమే. అయితే ఏం లాభం వయసైపోయింది. ఇప్పుడతనికి అందమైన భార్య లేదు. అందం లేకపోయినా సరే కొంటెగా కవ్వించి, కైపెక్కించే, నెరజాణలాంటి భార్యకాదు ఇప్పుడు వున్నది. మెనోపాజ్‌కి చేరి కోరికలు ఒగ్గి, శరీరం పెరిగి, వ్యామోహం తరిగి, ఆశలు కరిగి, నిరాశగా, నిర్లిప్తంగా, తినడం, పడుకోవడం మాత్రమే చాలనుకుంటున్న మనసు మారిన భార్య.

తనకి మాత్రం అప్పటి ఉద్రేకం, ఉత్సాహం ఏవి? లేవుగాక లేవు. తాగుడుతో కొని తెచ్చుకున్న బి.పి, సుగర్. తినేందుకు, నియమాలు, శారీరక వాంఛలనేవి ఎప్పుడోగానీ కలగటం లేదు. కలిగినప్పుడు భార్య సహకరించలేకపోతున్నది. అందుకేగా ‘ఏ వయసుకు ఆ ముచ్చట” అన్నారు పెద్దలు. తామిద్దరూ ఇప్పుడా పెద్దల పట్టికలోకి చేరిపోయారు.

బిగి కౌగిళ్ళు, చక్కిలిగింతలు, కితకితలు, కిలకిలలు.. ఏమీ లేవు. పేరుకు మాత్రమే బెడ్‌రూమ్. పదిమందిలో పరువు నిలుపుకునేందుకే అక్కడ పడకలు. డన్‌లప్ పరుపులపైనే పడక. అయితేనేం సుఖమేది? ఆనందం ఏది? చాప పరుచుకుని పడుకుని సకల ప్రపంచాన్ని మరచిపోయిన ఆ వయసు మళ్ళీ వస్తుందా?

పశ్చాత్తాపం కలిగింది దినకర్‌లో.



ప్రయోజనం? ఏముంది? అపురూపమైన సమయాన్ని వృధా చేసుకున్నాడు ధన వ్యామోహంలో. ధనం చేకూర్చుకున్న తర్వాత వయసు తిరిగి రానంటూ తన దారిన తను వెళ్ళిపోయింది. అది తిరిగి రాని వసంతం. కనుమరుగైన కమనీయ కాలం. గతకాలపు వైభవం. కావాలన్నా మళ్ళీ రాదు. సమయం మించిపోలేదనుకుంటే తనను తను మభ్యపెట్టుకోగలిగినా, అది కృతకమే. సహజత్వం ఎల్లా వస్తుంది? అనుభవం ఏది? అనుభూతి ఏది? అనురాగం, ఆత్మీయత.. అన్నీ ఉన్నా ఏదో కోల్పోయామన్న బాధ. తిరిగి పొందలేమన్న ఆవేదన. దినకర్ కళ్ళకు కరెన్సీ పొరలు క్రమ్మక మునుపు అంత కామ్ గోయింగ్ ఏం కాదు. ఆఫీసు నుంచి రాగానే వెనకనుంచి భార్యను గట్టిగా కౌగిలించుకుని థ్రిల్ కలిగించేవాడు. ఎదురుగా వచ్చి ఎద పొంగులవైపు మత్తుగా చూస్తూ మెత్తగా హత్తుకునేవాడు. మెడ ఒంపుల్లో, నడుం మెరుపుల్లో గుచ్చి గుచ్చి చూస్తూ గట్టిగా చుంబించేవాడు.

పట్టపగలుకూడా పట్టపగ్గాల్లేకుండా పక్కన చేరి పరాచకాలాడేవాడు. పరవశం కలిగించేవాడు. పరవశించిపోయేవాడు. ఒక్కో చీరలో కనిపించే ఆమెను ఒక్కోరకంగా వర్ణించి చెప్పి ఆమెను మురిపించేవాడు, మైమరపించేవాడు.

అప్పుడతనికి భార్యతో సరసాలాడేందుకు బోలెడు సమయం ఉండేది. శృంగారశృతులు మీటేందుకు సుతిమెత్తని మనసుండేది. ఆహ్లాదం, ఆనందం వుండేవి. స్పందన కనిపించేది. అతని కోరికలకు తగినట్లుగా ఎప్పుడూ విరిసిన మందారంలా, కడిగిన ముత్యంలా మిలమిల మెరుస్తూ, కిలకిల నవ్వుతూ, మత్తుగా, గమ్మత్తుగా, కైపుగా, కొంటెగా అతన్ని ఉడికిస్తూ, ఊరిస్తూ, అందాలను అందీ అందనట్లు అందిస్తూ, చూపిస్తూ తన్మయుణ్ణి చేసేది వనజ.

ఆ మధ్యన ఎప్పుడో ఏదో పుస్తకంలోనో, కరపత్రంలోనో చదివిన వాక్యాలు వనజ మదిలో మెదిలినై.

ఖరీదైన పరుపు కొనుక్కోగలవ్, నిద్ర కొనుక్కోలేవ్. మంచి మందులు కొనుక్కోగలవ్, ఆరోగ్యం కొనుక్కోలేవ్. అందమైన శరీరాన్ని కొనుక్కోగలవ్, మనసుని కొనలేవ్. డిగ్రీలు కొనుక్కోగలవ్, చదువుని కొనలేవ్.. ఇలాంటివే మరికొన్ని.

డబ్బంతా పోగేసుకుని, సౌకర్యాలన్నీ సమకూర్చుకుని ఆనక తీరిగ్గా అందాల్ని, ఆనందాల్ని చవిచూద్దామనుకుంటున్న భర్త వైఖరితో ఏమాత్రం ఏకీభవించలేకపోయింది వనజ. అయితే మాత్రం ఏం చేయగలిగింది? పగలు నగలతో, రాత్రులు మెత్తటి పరుపుతో సంతృప్తిపడక తప్పలేదామెకు.

డబ్బు తెచ్చిపెట్టిన సకల సదుపాయాలూ సమకురినై. దాబూ, దర్పం కూడా ఒనగూడినై. సంఘంలో గుర్తింపు, గౌరవం పెరిగినై. అవసరాలూ పెరిగినై. విలాసాలూ పెరిగినై. అన్నిటితోపాటూ ఒళ్ళూ పెరిగింది. అనారోగ్యమూ పెరిగింది. సరససల్లాపాల పట్ల విముఖతా పెరిగింది. ఒకవేళ వున్నా సహకరించని తనువూ, మనసూ, ప్రయత్నం చేసినా, వాటిపట్ల ఏనాడో ఉదాసీనతని ఏర్పరచుకున్న అర్ధాంగి. ఆకలికి అన్నము, రోగానికి ఔషధము తప్పించి మరో ధ్యాస లేకుండా పోయింది ఆ దంపతులకు. కలిసి సినిమాలకీ వెళ్తున్నారు, షికార్లకు కార్లలో తిరుగుతున్నారు, పార్కుల్లోకి వెళ్ళి టైం పాస్ చేస్తున్నారు, అయితే ఏం లాభం? అంతా యాంత్రికమే. అంతా కృతకమే. అనుభూతి లేని అనుభవాలు, బ్యాంకు బ్యాలెన్స్‌లు చూసుకుని మురిసిపోవటం తప్ప, ముసిముసి నవ్వుల మోములో కనిపించే చిలిపి చిద్విలాసాలు వారికి బహుదూరం.

అందుకే ఆ ఇద్దరు మనసులో ఏమని కోరుకుంటున్నారంటే..

"మా ఇద్దరి కథ మరెందరికో మేలు కొలుపు కావాలి" అనుకుంటున్నారు. మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ✻

# కథలు రాయాలని వుందా?

**నూతన కథారచయిత(త్రు)లకు చక్కని అవకాశం. రచయితగా మీ ప్రతిభా పాటవాన్ని పెంపొందించుకోండి.**

**ఉత్తమ కథకు రూ. 250/- బహుమతి.**

క్రింద ఇచ్చిన అంశం ఆధారంగా, రెండు లేదా మూడు అరఠావులకు (ఒకవైపున) మించకుండా చక్కని కథను రాసి పంపించండి. కథ ఎటువంటి పరిస్థితులలోనూ మూడు అరఠావులకు మించరాదు. కథ స్వయంగా ఊహించి రాయాలి. లేదా ఏదైనా వార్తాపత్రికలోని 'వార్త' ఆధారంగా కూడా కథను అల్లవచ్చు.

ఇంతకుముందు ప్రచురించిన కథలను అనుకరించడం, కాపీ కొట్టడం చేయకూడదు. కథతోపాటు రచన నా స్వంతమేనన్న హామీ పత్రం జతపర్చాలి.

మీరు రాసే కథ మొదటిపేజీ లేదా చివరిపేజీ వెనక మీ పూర్తి చిరునామా (పోస్టల్ అడ్రస్) రాయడం మరవరాదు.

సెలక్టుకాని రచనలు తిప్పి పంపడం జరగదు. ఈ పత్రిక విడుదలయిన వారంలోగా కథ మాకు అందేలా పంపాలి.

మాకు వచ్చిన కథల్లో ఉత్తమకథను ఎన్నిక చేసి ప్రియదత్త వారపత్రికలో ప్రచురిస్తాము.

ఈ ప్రచురించిన కథకు రూ. 250/- పారితోషికంగా

**ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, స్వర్ణకంకణ గ్రహీత, వృక్షమిత్ర, గృహసంస్కర్త**
**శ్రీ గౌరు తిరుపతిరెడ్డిగారు ఎం.ఓ.ద్వారా రచయితకు అందజేస్తారు.**

వారం వారం ఇటువంటి రచన ఒకటి ప్రచురించడం జరుగుతుంది.

మీ కథను 'అభ్యుదయం' శీర్షికకు ఎడిటర్ ప్రియదత్త సచిత్రవారపత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004 చిరునామాకు పంపాలి. కవరుమీద 'అభ్యుదయం శీర్షిక'కు అని రాయడం మరవకండి.

\- ఎడిటర్

**'బ్రతుకు బుగ్గిచేసిన సారా'** అన్న అంశం ప్రాతిపదికగా రచన చేయాలి.